మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

# అధికారమంటే చట్టానికి అతీతమా?

ప్రజాప్రతినిధులే ఇంతటి అరాచకాలకు పాల్పడితే ప్రజలకు దిక్కు ఎవరు? ఫిర్యాదులను తేలిగ్గా తీసుకోవడం దేనికి సంకేతం?ముఖ్యంగా భూవివాదాలు, మట్టి తవ్వకాలు, వ్యాపారులపై ఒత్తిళ్లు, రహదారులపై ఘర్షణలు వంటి వ్యవహారాల్లో అధికార పార్టీ నేతల పేర్లు వినిపించినప్పుడు విచారణ మరింత పారదర్శకంగా జరగాలి. అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం అన్న అభిప్రాయం ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. తప్పు చేయని వారికి న్యాయం జరగాలి. తప్పు చేసినవారు ఎంతటి పలుకుబడి కలిగినవారైనా చర్యలు తప్పకూడదు. కానీ చంద్రబాబు మాత్రం పూర్తిగా అరాచకాలకు కొమ్ము కాస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

Main Edition
10 Oct 2026 Page No. 2